క్యాట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్యాట్ పరీక్షా ఫలితాల్లో తెనాలి, చెంచుపేటలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. శనివారం స్కూల్ ప్రాంగణంలో అభినందన ఏర్పాటు చేశారు. ఈ ఫలితాల్లో 5క్యాష్ ప్రైజులు, 25మెరిట్ మెడల్స్, 40మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందనలు తెలియజేసి పాఠశాల ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యా ప్రణాళిక ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజ యానికి కారణమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాల ఆర్ఐ అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపీ, డీన్ రవి, సీ బ్యాచ్ ఇన్‌ఛార్జ్ భగత్ తదితరులు పాల్గొన్నారు.

25న 'ఎన్నికల సంస్కరణలు'పై చర్చా గోష్టి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న ఉదయం 10.30గంటలకు స్థానిక రామన్నపేటలోని జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 'ఎన్నికల సంస్కరణలు'పై చర్చా గోష్టి జరుగుతుందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన వక్తలుగా శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, న్యాయ శాస్త్ర ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడనున్నారని వెల్లడించారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యముగా మారుతూ ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా కొనసాగుతూ కొన్ని కుటుంబాలు మాత్రమే అంగ బలం, కులబలం, అర్థ బలంతో ఎన్నికలను శాసిస్తున్న నేటి పరిస్థితులలో ఎన్నికలలో రావాల్సిన సంస్కరణలపై చర్చ జరుగుతుందన్నారు. మేధావులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఈ చర్చా గోష్టిలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : కుంచనపల్లిలో చిరు వ్యాపారి అలపర్తి సంసోన్ (కూరగాయల, వ్యాపారం) ఆకుకూరల జీవనోపాధి నిమిత్తం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపించిన తోపుడు బండిని కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు కొనుగోలు కోటేశ్వర రావు(అబ్బాయి) అందజేశారు. తనకు జీవనోపాధి నిమిత్తం తోపుడు బండి అందజేసినందుకు నారా లోకేష్‌కి అలపర్తి సంసోను కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, మహిళా అధ్యక్షురాలు దాసెట్టి అరుణ, తాడేపల్లి మండల తెలుగు మహిళా కార్యదర్శి గుంటుపల్లి లక్ష్మి, మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ కార్యదర్శి కోలంటి మాణిక్యాలరావు, తాడేపల్లి మండల తెలుగు రైతు కార్యదర్శి శేషంశెట్టి శ్రీనివాసరావు, కంచుకొమ్ముల వెంకటేశ్వరరావు, దాశెట్టి శివయ్య, గంటా నాగేశ్వరరావు, భూపతి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : రత్నాల చెరువు బైపాస్ లోని శ్రీ తేజోధ్రువం సేవా సమితి కార్యాలయంలో సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన. ఉచిత కుట్టు శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన మహిళలకు శనివారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్, టీడీపీ నాయకుడు కాండ్రు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజోధ్రువం సేవా సమితి అధ్యక్షురాలు కాండ్రు గాయత్రి, టీడీపీ నాయకుడు వాకా మాధవరావు, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలికలపై వేధింపుల నివారణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అప్పాపురం సచివాలయ మహిళా పోలీస్ కె.దుర్గ తెలిపారు. అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చి కాంపౌండ్)లో బాలబాలికలకు, తల్లిదండ్రులకు లైంగిక వేధింపులపై అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ దుర్గ గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఎవరైనా శరీర భాగాలను తాకిన, అసభ్యంగా ప్రవర్తించిన వద్దని పెద్దగా అరవాలని, అక్కడనుంచి వేగంగా పరిగెత్తాలని, విషయాన్ని తల్లిదండ్రులకు గాని, బంధువులకు గానీ, ఉపాధ్యాయులకు గాని, మహిళా పోలీస్‌కు గాని చెప్పాలని సూచించారు. ఫోక్సో యాక్ట్ గురించి వివరించారు. దిశ యాప్‌ను ప్రతిఒక్కరూ ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుని మహమ్మద్ షహనాజ్ బేగం మాట్లా డుతూ పెదాలు, వక్షస్థలం, కాళ్ళ మధ్య, పిరుదులు వంటి భాగాలను ఎవరిని తాకనివ్వొద్దని తెలిపారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. చైల్డ్ లైన్ నెంబర్: 1098, దిశ హెల్ప్ లైన్: 112, ఉమన్ హెల్ప్ లైన్: 181, ఏపీ పోలీస్: 100, ఎమర్జెన్సీ: 108 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అప్పాపురం గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ సాల్మన్, ఆయాలు శివమ్మ, ఏసమ్మ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు, టిడ్కో ఇళ్లు పంపిణీ చేయాలి

జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల

విశాలాంధ్ర-పొన్నూరు : భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు జగనన్న గృహాలకు రూ.5 లక్షలు ఇచ్చి, టిడ్కో ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన పొన్నూరులోని టిడ్కో ఇళ్ళను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదలకు పంపిణీ చేసిన స్థలాలలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని, గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టి 90 శాతం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను మిగతా 10 శాతం పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ 30 లక్షల ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేస్తానని, మొదటి విడత 15 లక్షల గృహాలు రెండవ విడత 15 లక్షల గృహాలు ప్రభుత్వమే ఇళ్ళు నిర్మించి ఇస్తానని గత ఎన్నికలలో ప్రజలకు వాగ్దానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా వాగ్దానాన్ని విస్మరించి నేడు జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఒక సెంటు భూమికి రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చి లబ్ధిదారులను గృహాలను వెంటనే నిర్మించుకోవాలని లేనిపక్షంలో స్థలాలు వెనక్కి తీసుకుంటామని అధికారులచే బెదిరించటాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ప్రభుత్వమే ఇచ్చి గృహాలను నిర్మించి ఇవ్వాలని లేదా ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో లక్షలాదిగా నిర్మించి ఉన్న టిట్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోరాట కార్యక్రమాన్ని తీసుకుందని జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో ఇళ్లను వెంటనే అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్న డిమాండ్లతో కరపత్రాలు పంపిణీ చేసి లబ్ధిదారులందరితో సంతకములు చేయించి పట్టణ కమిషనర్లకు, మండల తహశీల్దార్‌లకు అర్జీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి ఫిబ్రవరి 22న విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమమును జగనన్న గృహాల లబ్ధిదారులు, టిడ్కో లబ్ధిదారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఆరేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణుల జాతిపిత గానాల రామమూర్తి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశ్వబ్రాహ్మణుల సామాజిక ఆర్థిక అభ్యున్నతి కోసం బ్రిటిష్ వారితో తమిళనాడు శాసనమండలి ద్వారా రిజర్వేషన్లు కల్పించి వేలాది మందికి విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలలో స్థిరపడేలా చేసిన ఆనాటి శాసనమండలి సభ్యులు పండిత గానాల రామమూర్తి విశ్వబ్రాహ్మణుల జాతిపితగా పరిగణించవచ్చునని మాజీమంత్రి, శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక అమరావతి రోడ్డు విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం వద్ద కీర్తిశేషులు, రావు సాహెబ్ గానాల రామమూర్తి 131వ జయంతి వేడుకలు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం, పండిత గానాల రామమూర్తి, డాక్టర్ రావూరి భరద్వాజ విగ్రహ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత విశ్వబ్రాహ్మణ సంఘాల నేతలతో కలిసి డొక్కా మాణిక్యవర ప్రసాద్, లేళ్ల అప్పిరెడ్డి, నగర మేయర్ మనోహర్ నాయుడు తదితరులు బ్రహ్మశ్రీ గానాల రామమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ వంశస్థులు మనిషి నాగరిక జీవనానికి అవసరమైన అన్ని వస్తువులు అందించారని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని తెలియజేశారు. నగర మేయర్ కావటి శివ నాగమనోహర నాయుడు మాట్లాడుతూ నగరంలోని పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విశ్వబ్రాహ్మణులకు రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు, పట్టణ పేదల సొంత ఇంటి స్థలాల మంజూరుకు, నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల పైగా జనాభా కలిగిన విశ్వబ్రాహ్మణులకు ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర సందర్భంగా హామీ మేరకు శాసనమండలి సభ్యత్వాన్ని కల్పించాలని, విశ్వ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి రాజకీయ ప్రాతినిధ్యం అన్ని స్థాయిలలో కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంగలకుదుటి సుశీల, జిల్లా అధ్యక్షులు మేడూరి శివరామ బ్రహ్మం, కందెపు వెంకట్రావు, కార్యనిర్వహక అధ్యక్షులు ఉమ్మడోజు నాగేశ్వరాచారి, బసవ పాత్రని మల్లికార్జునరావు, నగర అధ్యక్షులు కొంకేపూడి కోటేశ్వరరావు, అత్తలూరి వీరబ్రహ్మం, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం కుమ్మర క్రాంతి కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లలిత్ ప్రజాపతి పాల్గొన్నారు.

ఉలిక్కిపడేలా చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ప్రసిద్ధి చెందిన ఆక్స్ ఫామ్ ఇంటర్నేషనల్ సంస్థ విడుదల చేసిన నివేదికలోని అంశాలు ఉలిక్కిపడేలా చేశాయని అవగాహన సంస్థ సీనియర్ అర్థశాస్త్ర అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఆక్స్‌ఫామ్ నివేదిక'పై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కరోనా కాలం నుంచి ప్రపంచమంతటా ఆర్థిక అంతరాలు బాగా పెరిగాయన్న వాదన అక్షరాల నిజమన్నారు. ఆక్స్ ఫామ్ నివేదిక లెక్కలతో సహా వెల్లడించిందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమై నిరుద్యోగం పెరిగిన వేళ ప్రపంచంలోనూ, భారత్‌లోనూ సంపద అంతా కొద్ది మంది చేతుల్లోనే పోగుపడుతుండటం ఆందోళనకరమన్నారు. భారతదేశంలో ఒక్క శాతం ఉన్న మహా సంపన్నుల చేతుల్లోకే 2012 నుంచి 2021 మధ్య జరిగిన సంపద సృష్టి లావాదేవీల్లో 40శాతం చేరిందని నివేదిక ససాక్ష్యంగా కుండబద్దలు కొట్టి చెప్పిందన్నారు. విద్యావేత్త విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ సంపన్నుల చేతుల్లో 40శాతం దేశ సంపద కేంద్రకృతమై ఉండగా.. 50శాతం మంది ప్రజలు 3శాతం సంపదతో సరిపెట్టుకుంటున్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆర్‌వీ సింగరయ్య మాట్లాడుతూ గత 15 ఏళ్ళలో 41 కోట్ల మందిని దారిద్ర్యరేఖకు ఎగువకు తెచ్చామని లెక్కలు చెప్పి సంబరపడితే చాలదన్నారు. ఇప్పటికీ అధిక శాతం పేదలున్న ఈ దేశంలో పెరుగుతున్న ఆర్థిక అంతరాలు సామాజిక సంక్షోభానికి దారి తీయకముందే పాలకులు విధానపరమైన మార్పులు చేయటమే తక్షణ కర్తవ్యమన్నారు. ఈ చర్చా కార్యక్రమంలో వాణిజ్యవేత్త వెంకటరత్నం, విశ్రాంత అధికారి ఎల్.మురళీకృష్ణలు కూడా మాట్లాడారు.

కోడింగ్‌లో ప్రావీణ్యం సాధిస్తేనే సాఫ్ట్‌వేర్‌లో రాణింపు

విశాలాంధ్ర-గుంటూరు : నేటి పోటీ ప్రపంచంలో సాఫ్ట్ రంగంలో రాణించాలంటే కోడింగ్‌లో విశేషమైన ప్రావీణ్యం సాధించాలని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ విశ్రాంత అధ్యాపకులు పి.త్రిమూర్తి అన్నారు. గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 'హేక్‌థాన్-2023'ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక వెల్లడించారు. పదహారు గంటల పాటు సాగనున్న ఈ అంతర కళాశాలల కోడింగ్ పోటీలకు గుంటూరు, విజయవాడ, వైజాగ్‌లతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. త్రిమూర్తి మాట్లాడుతూ కోడింగ్‌లో మార్పులను ఎప్పటికప్పుడు విద్యార్థులు ఒడిసిపట్టుకోవాలని, అప్పుడే మనుగడ సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ రాధిక మాట్లాడుతూ ఇటువంటి మారథాన్‌లు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచటంతో పాటుగా, తోటి వారితో కలిసి పనిచేసే నైపుణ్యం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి సుజాత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై దృష్టి పెట్టాలి : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా టీడీపీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని), నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారిల ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గంలో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్ని త్వరతగిన పూర్తి చేయాలని కోరటమైనది. అలానే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విస్తృతంగా చెప్పట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ తాజాగా ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన ఓటర్లు జాబితాలోని ఓట్లు తొలగింపుపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలి అని, నియోజకవర్గంలో దాదాపు 9వేలు పైచిలుకు ఓట్లు తొలిగించారు అని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపు ద్వారా జగన్ రెడ్డి మళ్ళీ గెలవాలని ప్రయత్నం చేస్తున్నారు అని, ఈ కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. కనకాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ క్షణానైనా మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది అని, దానికి అనుగుణంగా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసే వరకు కష్టపడాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరావు, ముత్తినేని రాజేష్, మానుకొండ శివప్రసాద్, సుఖవాసి శ్రీనివాసరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అతిపెద్ద మహోత్సవానికి రంగం సిద్ధం

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మరో అతిపెద్ద మహోత్సవానికి రంగం సిద్ధం చేశామని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూ షణ్ శనివారం తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం జాతీయస్థాయిలో నిర్వహించే యూత్ ఫెస్టివల్ 'విజ్ఞాన్ మహోత్సవ్-2కే23' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ భారీ యువజనోత్సవాలకు వేదిక కాబోతోందన్నారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి 50 వేల మంది విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పోటీల విజేతలకు భారీ స్థాయిలో నగదు బహుమతులను అందజేస్తామన్నారు. మహోత్సవాన్ని ఈ ఏడాది వినూత్నంగా నిర్వహించడంతో పాటు పారా అథ్లెటిక్స్ పోటీలను కూడా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.

82 ఈవెంట్ల నిర్వహణ: విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 82 ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్ తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ఉంటాయని చెప్పారు. వీటితోపాటు కల్చరల్స్, లిటెరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్, మ్యూజిక్, డాన్స్, స్పాట్‌లైట్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. పారా అథ్లెటిక్స్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నామని తెలియజేసారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, వారి సత్తాను పెంపొందించుకునేందుకు విజ్ఞాన్ మహోత్సవ్ ఓ చక్కని వేదిక అని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు, ప్రశంసాపత్రం అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం విద్యా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఉర్దూ స్కూల్ ఆవరణలో 'ఆడపిల్లను రక్షించండి' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనంపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌ఓ)డాక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ.10వేలు), ద్వితీయ బహుమతికి (రూ.5వేలు), తృతీయ బహుమతి పొందిన (రూ.3వేలు)వారికి నగదు, ప్రశంసాపత్రం కలెక్టరు ఎం.వేణుగోపాల్‌రెడ్డి అందజేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ హనుమంతరావు వెల్లడించారు.

రావిపూడి మృతి హేతువాద ఉద్యమానికి తీరనిలోటు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లోని హేతువాద ఉద్యమాన్ని 80 సంవత్సరాలు కొనసాగించి సమాజంలో హేతువాద భావజాలాన్ని వ్యాప్తి చేసిన ప్రముఖ హేతువాది రావిపూడి వెంకటాద్రి మరణం తీరని లోటు అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. 1922లో ప్రకాశం జిల్లా నాగండ్ల గ్రామంలో జన్మించిన రావిపూడి వెంకటాద్రి త్రిపురనేని రామస్వామి, ఎంఎన్ రాయ్ రచనలతో ప్రభావితులై హేతువాద ఉద్యమాన్ని నడిపిన యోధుడని కొనియాడారు. 100 పుస్తకాలు పైగా రచించి ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపుదలకై కృషి చేశారనన్నారు. ప్రపంచం గర్వించదగ్గ హేతువాది డాక్టర్ ఏటి కోవూరు జాతీయ అవార్డును, త్రిపురనేని రామస్వామి జాతీయ అవార్డును, కొండవీటి వెంకట కవి జీవిత కాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్న రావిపూడి ధన్యజీవని అన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో దళిత ఆదివాసీలు తరతరాలుగా అనుభవిస్తున్న అంటరానితనం.. అత్యాచారాలకు గురవుతున్న జాతులను అభివృద్ధి పరిచేందుకు...ఈ జాతకులకు విద్యా, ఆరోగ్యం, ఉపాధి రంగాలను మెరుగుపరచుటకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ 2013 చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని దళిత, ఆదివాసీ సంఘాల నాయకులు మాజీ హోంమంత్రి మేకతోటి సుచరితను కోరారు. ఈ మేరకు వారు స్థానిక బ్రాడీపేటలోని ఆమె నివాస గృహం నందు కలిసి వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ అత్యవసర అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాం 2013నకు విధించిన పది సంవత్సరాల కాల పరిమితి 2023నాటితో ముగియనున్న కాల పరిమితి తొలగించి చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. ఖర్చు కాకుండా మిగిలిన నిధులను మరుసటి సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా కలిపి ఖర్చు చేయాలని సూచించారు. వినతిపత్రం అందజేసిన వారిలో దళిత ఆదివాసీ సంఘాల నాయకులు. ఏకలవ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు, యానాది హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏసుబాబు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరస్వామి, భీమ్ సేనా సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, రావినూతల కమల కుమారి. కొరివి రజినీ కాంత్, ఉప్పలపాటి ముని తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి ఫ్లెక్సీ బ్యానర్లు నిషేధం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26 నుండి గుంటూరు నగరంలో ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధం పక్కాగా అమలు చేయనున్నామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి లు స్పష్టం చేశారు. శనివారం సిటి ప్లానర్, డిప్యూటీ సిటి ప్లానర్లు నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, హెూర్డింగ్స్ ఏజన్సీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య రక్షణకు, పర్యావరణ పరిరక్షణకు ఫ్లెక్సీ బ్యానర్ల వినియోగం పై ఈ నెల 26 నుండి నిషేధం విధించిందన్నారు. నగరంలో కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిషేధం అమలుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ప్రతి ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, హెూర్డింగ్స్ యజమానులు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరించాల్సిందేనన్నారు. ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యానర్లను వినియోగించవచ్చన్నారు. నిబంధనలు మీరి నిషేధం ఉల్లంఘన చేస్తే ప్రతి చదరపు అడుగు బ్యానర్‌కు రూ.100 అపరాధ రుసుం విధిస్తారన్నారు. నగర ప్రజలు, వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు సహకరించాలని కోరారు.

మహోన్నతుడు గానాల రామమూర్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రావ్ బహదూర్, పండిత బ్రహ్మశ్రీ, మాజీ ఎమ్మెల్సీ గానాల రామమూర్తి జయంతి సందర్భంగా స్థానిక అరండల్‌పేటలో ఉన్న విశ్వ బ్రాహ్మణ సమాజం మండపంలో విశ్వ బ్రాహ్మణ సామాజిక పెద్దలు ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ నాయకులు, వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి కుందుర్తి గురవాచారి, మేడపి వెంకటప్రసాద్‌లు పాల్గొని నగర విశ్వ బ్రాహ్మణ సమాజం నాయకులు కడియాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. అనంతరం గురవాచారి మాట్లాడుతూ గానాల రామమూర్తి స్వాతంత్ర్యానంతరం బీసీల రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు పరచారన్నారు. ఎమ్మెల్సీగా పని చేస్తూ అనేక కార్యక్రమాలు ద్వారా బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. గానుగుంట్ల శేషగిరిరావు, మేడూరి శివరామకృష్ణ, నాగేశ్వరరావు, సున్నం మల్లిఖార్జునరావు, వినకొండ ప్రసాద్, అత్తలూరి శ్రీధర్, సాధం సత్య నారాయణ, కందుకూరి మల్లిఖార్జునరావు, గుత్తికొండ సాయి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కేఎఫ్ కెనడి తెలిపారు. కాకుమాను మండల పరి ధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(చర్చి కాంపౌండ్)ను ఎంఈఓ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. ఉపాధ్యాయుల, పాఠశాల పనితీరు, విద్యార్థుల ప్రగతి స్థాయిలను సమగ్రంగా పరిశీలించి తనిఖీ చేశారు. సంగ్రహణాత్మక మూల్యాంకనం-1లో ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు మంచి మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను అభినందించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. మరుగుదొడ్లను, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయాకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు, ఉపాధ్యాయని మహమ్మద్ షహనాజ్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

రావిపూడి మృతి సమాజానికి తీరని లోటు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రముఖ హేతువాది, బహు గ్రంథ రచయిత రావిపూడి వెంకటాద్రి మృతి సమాజానికి తీరని లోటు అని ప్రభుత్వ విప్, మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. మూఢ నమ్మకాలు, అశాస్త్రీయ భావాలపై విరివిగా పుస్తకాలు రాసి బహు గ్రంథ రచయితగా రావిపూడి కీర్తి గడించారని ప్రశంసించారు. బ్రిటిష్ వారి హయాంలో రావిపూడి వెంకటాద్రి గుంటూరు హిందూ కాలేజీలో చదివే సమయంలో జాతీయ జెండాను ఎగుర వేశారని గుర్తు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి డొక్కా మాణిక్యవర ప్రసాద్ తెలియజేశారు.

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఏ. నెం. 246/2022, ఐ.ఏ. నెం.247/2022,
ఓ.యస్.నెం.34/2022

1) పట్టికూటి ప్రదీప్ కుమార్, 2) పట్టికూటి భరత్ కుమార్, ...పిటీషనర్లు / వాదులు 1 & 2

మరియు

పట్టికూటి శ్రీనివాసరావు మరియు 4వగైరాలు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు 1 నుండి 5

టు:

2వ ప్రతివాది/రెస్పాండెంటు: పట్టికూటి నిర్మలాదేవి, తండ్రి. పట్టికూటి సుబ్బారావు(లేటు), వయస్సు:69సం॥లు, సాకిన్ 1-8-8, భావనగర్ కాలనీ, పొన్నూరు పట్టణం, గుంటూరుజిల్లా. పైనెంబరుగల దావా భాగపంపిణీ పరిహారము కోరుచూ 1 నుండి 5 ప్రతివాదులపై దావా దాఖలుచేయగా సదరు దావాలో 2వ ప్రతివాదికి అనేక పర్యాయములు కోర్టుద్వారా దావా సమన్లు పంపిననూ సదరు కోర్టు దావా సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు మరియు సదరు దావాలో అడ్వకేట్-కమీషనరుని అపాయింట్‌మెంట్ చేయమని ఐ.ఏ. నెం.246/2022 పిటీషన్ దాఖలుచేయగా 2వ రెస్పాండెంటు కోర్టు నోటీసులు మరియు సదరు షెడ్యూలు దాఖలా స్థలములో ఎటువంటి నిర్మాణములు చేయకుండా ఐ.ఏ. నెం.247/2022 పిటీషన్ దాఖలుచేయగా 2వ రెస్పాండెంటు కోర్టు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు మరియు సదరు 2వ ప్రతివాదికి ఐ.ఏ. 246/2022, ఐ.ఏ. 247/2022లలో 2వ రెస్పాండెంటు పై సబ్‌స్టిట్యూట్ సర్వీస్ / పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజే యమని ది:30-01-2023నకు శ్రీ కోర్టువారు దావాను వాయిదా వేసినారు. ఆరోజు మీరు ఉదయం 10-30గంటలకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా కాని, వకీలు ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షములో తీర్మానించెదరు.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారం)
వాయిదాతేది:30-01-2023

మద్ది మల్లిఖార్జునరావు
వాదులతరపు న్యాయవాది, తెనాలి, గుంటూరుజిల్లా. సెల్: 9849409141

GENERAL NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR
I.P. No. 101 / 2022

Between:-
Chimata Srinivasa Rao,S/o.Ch.Udayeswara Rao, R/o. Door No:27-7-7/2, 5th Line Kannavarithota, Guntur. ...Petitioner

And

1)Thota Nageswara Rao, S/o.Ankineedu,R/o.Door No:9-4/2A,S.V.N.Colony,Main Raod,Guntur, 2)Dasari Bharath,S/o.Bhaskar Rao,R/o.Flat No:101, Chalukya Apartment, Opp.Kanna Lakshmi Narayana House, Kannavari Thota, 5th line,Guntur., 3)Karmuri Hari Krishna,S/o.Nageswara Rao, R/o.Flat No:302, Chatusa Apartment, Chuttugunta Center main raod, Guntur,4)ShaikBaji,S/o.MastanVali, R/o.Janda Chettu Street, Darga Road,Nagaram Palem, Guntur, 5)Valleru Mariya Kumar,S/o.Prabhakara Rao,R/o. Kannavari Thota 1st line,Guntur, 6)Puvvada Ramana Rao, S/o.Raghava Rao,R/o.KBP Colony, 8th lane, Guntur, 7)Puli Srinivasa Rao,S/o.Venkateswara Rao, R/o.Guntur Vari Thota 3rd Line, Guntur,8) Imadabathuni Satish,S/o.Sankara Rao, R/o. Kopparavuru(V),Pedakakani(Md),Guntur Dt., 9) Pusalapati Venkateswarlu, S/o.Venkata Swamy, R/o. Gunturvari Thota 6th lane,Guntur,10)The Official Receiver, Dist. Court Compound, Guntur. ....Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.విదాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపు కొన వలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.31-01-2023కి వాయిదావేసినారు. కావున ఆరోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది : 31-01-2023.

DIVVI SRINIVASA RAO, N.V. VENU, M.APARNA, Advocates For Petitioner, Nagarampalem, Guntur, Cell: 8977777377

దస్తావేజు పోయినది

కోయ కిషోర్ కుమార్, తండ్రి : కోటేశ్వరరావు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా తండ్రి గారి పేరున ది.11-08-1966న తెనాలి సబ్ రిజిష్టారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం.2514/1966 డాక్యుమెంటు ది.10-12-2022న చంద్రమౌళినగర్ 7/2వ లైను నుండి విద్యానగర్ 3/8వ లైనుకు ఇల్లు మారుతున్న సమయంలో పోయినది. పైన పేర్కొనబడిన డాక్యుమెంట్ ఎవరికైనను దొరికిన ఎడల వారు ఈ దిగువ అడ్రస్సు నందు తెలియజేయగలరు.

కోయ కిషోర్ కుమార్
విద్యానగర్, గుంటూరు. సెల్: 90003 56456

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
లక్ష్మీపురం బ్రాంచి :
డి.నెం. 5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు. ఫోన్ : 0863-2272003

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/ బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేదీ & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది & సమయం
1) ఋణగ్రహీత (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) : మెస్సర్స్ ధీ రాయ్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ శ్రీమతి మేడిపల్లి భార్గవి, డోర్ నెం. 4-345, నల్లపాడు రోడ్డు, మాస్టర్ మైండ్స్ దగ్గర, గుంటూరు - 522005. హామీదారు : శ్రీమతి యాగంటి సుబ్బమ్మ, భర్త : శ్రీ పెద్ద నాగయ్య, డోర్ నెం. 6-16-3, అరండల్‌పేట 16/2, గుంటూరు-522002	గుంటూరు, గుంటూరు సిటి, గుంటూరు మున్సిపల్ బ్లాక్ నెం. 3, టి.ఎస్.నెం. 196, అరండల్‌పేట, 3వ క్రాస్ రోడ్డు, 16వ లైన్, కొత్త వార్డు నెం. 15, కొత్త అసెస్మెంట్ నెం. 10121, కొత్త డోర్ నెం. 31-16-1383, డోర్ నెం. 616-2 వద్ద 250 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి ఇల్లు. హద్దులు : తూర్పు : బురదగుంట చిరంజీవి ఇంటి కాంపౌండ్ వాల్ - 60 అ॥, దక్షిణం : మహాలక్ష్మమ్మ గారి స్థలము మరియు ఈ ఆస్తికి చెందిన కాంపౌండ్ వాల్. పడమర : వి. లక్ష్మమ్మ గారి ఇల్లు & ఈ ఆస్తికి చెందిన కాంపౌండ్ వాల్ - 60 అ॥, ఉత్తరం : 36 అ॥ వెడల్పు గల అరండల్‌పేట 16వ లైన్ కి చెందిన మున్సిపల్ రోడ్డు - 37 అ॥	బకాయి మొత్తం : ది. 25-11-2021 నాటికి మొత్తం రూ. 1,05,93,082.59/- (అక్షరాలా ఒక కోటి ఐదు లక్షల తొంభై మూడు వేల ఎనభై రెండు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) + 26-11-2021 నుండి వడ్డీ మరియు చెల్లించని ఇతర ఖర్చులు మొ॥	రిజర్వు ధర : రూ. 1,77,30,000/- ధరావత్తు : రూ. 17,73,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/- ఈ వేలం తేది & సమయం : ది. 08-02-2023 మ॥ 2.00 గం. నుండి సా॥ 6.00 గం. వరకు	నిర్మాణాత్మక	తేది : 01-02-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి

మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు https://ibapi.in కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8977513912 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : లక్ష్మీపురం, గుంటూరు, తేది : 21-01-2023 చీఫ్ మేనేజర్ & అథరైజ్డ్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మాగులూరు ఫౌండేషన్ సేవలు అద్భుతం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : నియోజవర్గ పరిధిలోని అత్తలూరు హుస్సేనగరం వైకుంఠపురం లింగంగుంట్ల గ్రామాలలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు, ప్రవాస భారతీయుడు మాగులూరి భాను ప్రకాష్ సేవలు అద్భుతమని రిటైడు ఉపాధ్యాయులు ఉమ్మనేని సుబ్బారావు మాస్టారు అన్నారు. అనంతరం నిరుపేదలకు విద్యార్థులకు లాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు, కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సుబ్బారావు మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో అన్ని వర్గాల ప్రజలకు మాగులూరి ఫౌండేషన్ ద్వారా సేవలందించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. భానుప్రకాష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో తృప్తి, ఆనందం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాద్, కృష్ణారావు, బండ్ల శ్రీనివాసరావు, బండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ.తౌషిద్ హుస్సేన్ ఆదేశాలతో న్యాయవాదులతో కలసి వినుకొండలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ బిల్డింగ్ నందు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఆరే సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, చిన్న చిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్‌ల చుట్టూ కోర్టులచుట్టూ తిరిగి తమ విలువైన సమయాన్ని, డబ్బును, వృధా చేసుకోవద్దని అన్నారు., రిటైర్డ్ ఎంప్లాయిస్ తాము తమ సర్వీసులో ఎంతో కష్టపడి సంపాదించుకొన్న సొమ్ముతో స్థిరచరాస్తులు కొనుగోలు చేసే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తాము సంపాదించిన ఆస్తులను కుటుంబాలలో గొడవలు రాకుండా ఏ విధంగా అనుభవించుకోవాలని మరియు తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంక్షేమ, రక్షణ చట్టం గురించి పలువురు న్యాయవాదులు తెలియజేశారు. ఎంప్లాయిస్ తాము రిటైర్ అయిన తరువాత ఇంటిదగ్గర ఖాళీగా ఉండకుండా అందరూ ఒక యూనిటీగా ఏర్పడి తమకున్న అనుభవాలతో చుట్టుప్రక్కల వారికీ సలహాల నిస్తూ, తరచుగా అన్నదాన కార్యక్రమాలు వంటి సర్వీసులు చేస్తున్నందుకు వారిని న్యాయవాదులు అభినందించారు. ఏమైనా సమస్యలు ఉంటే మండల న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఎలా సత్వర న్యాయం పొందవచ్చొనని తెలియచేసారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కంది పప్పు టెండర్లపై సోము వీర్రాజుకు వినతి

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలోని కందిపప్పు టెండర్ల వ్యవహారంపై విశాఖపట్నంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజును కలసి వినుకొండ బీజేపీ నాయకులు మేడమ్ రమేష్ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ నెలలో కందుల్ని కందిపప్పుగా మార్చి ఇచ్చే టెండర్లలో చిన్న దాల్ మిల్లర్స్‌కు రాకుండా మళ్లీ సిండికేట్‌లోని మెంబర్లైన గుజరాత్‌కు చెందిన మిలాప్, విశాఖపట్నంకు చెందిన మస్తాన్ రావులకు దక్కింది. పల్నాడు జిల్లాలో చాలామంది దాలు మిల్లర్స్ ట్రేడర్స్ ఉండగా నాఫెడ్ వారు వీరికే టెండర్ ఇవ్వడంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రులు తోమర్‌కు రికమండ్ చేసి సీబీఐ చేత విచారణ చేయించి ఇప్పుడు ఇచ్చిన టెండర్లను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే మట్కాకందిపప్పు స్థానంలో ఆఫ్రికా కందిపప్పు ఎత్తిన దానిపై విచారణ జరుగుతుండగా మరల ఈ టెండర్ ఇవ్వడం అన్యాయం అన్నారు. ఆఫ్రికా కందిపప్పు ఎగుమతి చేసిన వారి వల్ల మంచి కందిపప్పు ఎత్తిన వారికి కూడా చెడ్డ పేరు వస్తుందని దీనిపై కూడా ఏపీ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ వారిచే విచారణ జరపాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో మేడం రమేష్ ఎండ్లూరి వీరయ్య శివాజీ వెంకయ్య పాలడుగు రాజు పూలేటి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఓటు కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. స్థానిక కార్యాలయంలో బిఎల్వోలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రానున్న 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అన్ని పోలింగ్ కెంద్రాలలో నిర్వహించాలని బిఎల్ఓలోకి తెలిపారు. నిర్వహించిన కార్యక్రమంలో ఫొటోలు వీడియోలు తీసి గ్రూప్ నందు పంపాలని తెలియజేశారు. 18 సంవత్సరాల కింద ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా బిఎల్వోలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పేరుసోముల నాసరయ్య, సీనియర్ అసిస్టెంట్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గి సచివాలయంలోని ఆధార్ సెంటర్‌ను శనివారం ఎంపీడీఓ. జీ.ఎల్ఎన్ గుప్తా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన కేంద్రంలో జరుగుతున్న ఆధార్ నమోదు పక్రియ తీరును పరిశీలించారు. అనంతరం ఆయుస్మాన్ భారత్ సర్వేను అడిగి తెలుసుకుని వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వై.వెంకటేష్ ఉన్నారు.

'అర్హతలున్నా ఓటు హక్కు కల్పించడం లేదు'

విశాలాంధ్ర-శావల్యాపురం: ఓటుహక్కును పొందేందుకు అన్ని అర్హతలు ఉండి ఆన్లైన్లో దరకాస్తు చేసుకొన్నా బీఎల్వో రెండుసార్లు తిరస్కరించారని మండలం లోని బొందిలిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు సోమేపల్లి వెంకట్రావు ఆరోపించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొత్తగా ఓటుహక్కు కోసం దరకాస్తు చేసుకొన్న ఏడుగురికి 18ఏళ్ళు నిండాయని, వారంతా విద్యార్హతలు కలిగినవారని, వారి సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్‌ను కూడా బీఎల్వోకి అందజేశామని, అయినా ఓటుహక్కు కల్పించ కుండా తిరస్కరించాడని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎల్వోని కలిసేందుకు అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించినా కనీసం స్పందించడం లేదని, అధికారులు స్పందించి అర్హులైన ఏడుగురికి ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ను వివరణ కోరగా దరఖాస్తులను పరిశీలించి త్వరలో ఓటుహక్కును కల్పిస్తామని తెలిపారు.

జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-నరసరావుపేట : జగనన్న కాలనీలలో ఇళ్ల లబ్ధిదారులకు రూ.5 లక్షలతో పాటు ఇనుము, ఇటుక, సిమెంటు, ఇసుక ఉచితంగా ఇవ్వాల్సిందేనని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో శని వారం సీపీఐ బృందంతో కలిసి ఆయన పర్యటిం చారు. జగనన్న కాలనీలో లబ్ధిదారులు ఎవరైతే గృహాలు నిర్మించుకుంటున్నారో వారిని విచారించగా ఒక్కొక్క ఇంటికి రూ.7 లక్షల పైనే ఖర్చు అవుతుం దని ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు ఏమాత్రం చాలవని అవి కూలీలకు ఇవ్వటానికి మాత్రమే సరి పోయాయని అన్నారని మారుతి అన్నారు. అనేక వందల గృహాలు అసంపూర్తిగా పునాదుల వరకే నిర్మించి ఉన్నాయని కొంచెం డబ్బు ఉన్న వారు మాత్రమే గృహాలను కట్టుకుంటున్న పరిస్థితి ఉన్నదని, డబ్బులేని నిరుపేదలను ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదని ఇల్లు కట్టాలంటే లక్షల రూపాయలు వెచ్చించాలని అన్నారు. ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రి ప్రజలకు వాగ్దానమిస్తూ నేను అధికారంలోకి వస్తే ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి వాటిలో ప్రభుత్వపరంగా ఇల్లు కట్టిస్తానని ఆనాడు హామీలు గుప్పించారని, ఈనాడు రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చి ఒక సెంటు స్థలం లో గృహాలు మీరే నిర్మించుకోండని అధికారులతో లబ్ధిదారులను బెదిరించడం అన్యాయం అన్నారు. మూడున్నర సంవత్సరాలు దాటినా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షలు ఇస్తే ఈపాటికి ఇళ్లు పూర్తి చేసుకోవటం పూర్త య్యేదని వారన్నారు. జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఇనుము, ఇటుక, సిమెంటు ఉచితంగా ఇవ్వాలని, పట్టణాలలో గత ప్రభుత్వంలో నిర్మించి ఉన్న టిడ్కో ఇళ్లను మరమ్మతులు చేసి మౌలిక వసతులు ఏర్పాటు చేసి వెంటనే డిపాజిట్ చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీ మొత్తం పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. రూ.5 లక్షలు ఇవ్వాలనే అర్జీలపై సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటీయూసీ ఏరియా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, యువజన సంఘం నాయకులు హర్ష, వెంకాయమ్మ, రాములు, లక్ష్మమ్మ, మోహన్, సాయికిరణ్, కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: ద్విచక్రవాహన నడుపువారు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని, రోడ్డు భద్రత నియమాలు పాటిం చాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలో శని వారం నిర్వహించిన 34వ జాతీయ రహదారి వారో త్సవాల సందర్భంగా నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిం చాలని, హెల్మెట్ ధరించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 62 శాతం ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్లనే జరుగుతున్నా యని, వీటిల్లో ఎక్కువగా హెల్మెట్ ధరించ కపోవడం వలన మరణాలు జరిగాయి అని అన్నారు. మద్యం సేవించినపుడు లేకా అలసిపోయినపుడు డ్రైవింగ్ చేయరాదని, సెలఫోన్‌లు మాట్లాడరాదని అన్నారు. రహదారి భద్రతా నియమాల గురించి రవాణా శాఖ, బీమా, వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, విద్యా సంస్థలు, హైవే ఇంజనీర్లు, వాహన కంపెనీలు, పబ్లిక్ ఏజెన్సీలు, ఎన్జీవోలు ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామారెడ్డి, డీఎస్పీ విజయభాస్కర రావు, సీఐ అశోక్ కుమార్, ఎస్ఐలు బాలనాగిరెడ్డి, రహంతుల్లా, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు

కృష్ణా జిల్లా ఎడ్ల జతకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-దుర్గి : కృష్ణా జిల్లా తెంపల్లికీ చెందిన జొన్నలగడ్డ దేవ తాతారావు ఎడ్లజత ప్రథమ స్థానంలో నిలిచాయి. మండల కేంద్రమైన దుర్గిలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 69వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగు పోటీలను నిర్వహకులు ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం జరుగుతున్న ఆరుపళ్ళ విభాగంలోని ఎడ్ల బలప్రదర్శన పోటీలను సర్పంచ్ చాట్ల శాంతరమేష్, పెద్దలు కటకం చిన వెంకటయ్య ప్రారంభించారు. ఈ పోటీలకు 15 జతల ఎడ్లు వచ్చాయి. హోరాహోరీగా సాగిన ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో జొన్నలగడ్డ దేవ తాతారావు ఎడ్లజత 3931.3 అంగుళాల దూరం లాగి మొదటి స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా, శావల్యాపురం మండలం, మతుకుమల్లి చెందిన ముండ్రు జీవప్రసాద్ ఎడ్లజత 3881.6 అంగుళాల దూరం లాగి రెండవ స్థానం దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎడ్లజత 3639 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా, గురజాల మండలం, మాడుగుల గ్రామానికి చెందిన కంచుపాటి శ్రీనివాసరావు ఎడ్లజత 3396.10 అంగుళాల దూరం లాగి నాల్గవ స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం, లంకెళ్ళకూరపాడుకు చెందిన ఎడ్లజత 3373.9 అంగుళాల దూరం లాగి ఐదవ స్థానం దక్కించుకున్నాయి. ప్రదర్శనలో విజేతలుగా నిలిచిన ఎడ్లజత యజమానులను ఫ్రెజ్ దాతలు, కమిటీ వారు శాలవాలతో సత్కరించి, నగదు, షీల్డ్‌లను అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా గూడా శ్రీను వ్యవహరించారు. పోటీలను కటకం రామ్మోహనరావు, కటకం గోపాల్, గందె వెంకట నర్సయ్యలు పర్యవేక్షించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన రైతన్నలు పోటీలను తిలకించారు. పోటీలు విజయవంతంగా జరగడానికి సహకరించిన దాతలకు, చూపరులకు నిర్వహకులు ధన్యవాదాలు తెలిపారు.

సాయాన్ని వివరించేందుకే ప్రతి గడపకు వెళ్తున్నాం..

విశాలాంధ్ర-అమరావతి : తమ ప్రభుత్వ పాలనలో మూడున్నరేళ్లలో అందిన సాయాన్ని వివరించేందుకే ప్రతి గడపకు వెళ్తున్నామని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అమరావతిలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం ద్వారా అందిన సాయం గురించి వివరించారు. లబ్ధి వివరాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. ఏమైనా సమస్యలున్నాయా అని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతిలో మూడేళ్లలో రూ.18.21 కోట్లతో సంక్షేమ సాయం అందించా మన్నారు. 404 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సాయం వివరించడంతో పాటు ఇంకా ఏవైనా సమస్యలుంటే తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రాబోయే రోజులు వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు అందించేందుకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి అనుక్షణం ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాయమాటలతో మోసం చేస్తే.. సీఎం జగన్‌మోహన్ రెడ్డి మాత్రం అభివృద్ధిని చేతల్లో చూపి స్తున్నారన్నారు. సంక్షేమాన్ని ప్రతి ఇంటికి పంచుతు న్నారన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని గ్రహించి.. ప్రజలు కూడా మనసారా ఆశీర్వదించా లని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అమరావతి మండలం అమరావతిలో మూడేళ్లలో రూ.18 కోట్లతో సంక్షేమ సాయం అందింది. గ్రామంలో 404 మందికి రూ.14 కోట్లతో ఇళ్ల స్థలాలు మంజూర య్యాయి. జగనన్న అమ్మఒడి ద్వారా 677 మందికి రూ.2.38 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయి. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా 606 మంది రైతుల ఖాతాల్లో రూ.2.09 కోట్లు జమ అయ్యాయి. వైఎస్సార్ ఆసరా ద్వారా 1294 మందికి రూ.2.85 కోట్లు, కాపునేస్తం ద్వారా రూ.42 లక్షలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా రూ.90 లక్షలు, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.1.17 కోట్లు సంక్షేమ సాయం అందింది. ఇవి కాక వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 673 మందికి రూ.6.31 కోట్లు సాయం అందించనున్నారు. కార్యాక్రమంలో అమరా వతి సర్పంచ్, ఉపసర్పంచ్ రాజేశ్వరి, నిమ్మావిజయ సాగర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ: విఠంరాజుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ జ్యేష్ఠ లక్ష్మీ సమేత శనైశ్చర స్వామి వారి ఆలయంలో పుష్యమాసం, ఉత్తరాణం, శనివారం అమావాస్య పర్వదినం సందర్భంగా స్వామి వారి ప్రత్యేక పూజల్లో వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు దంపతులు పాల్గొన్నారు.

ఘనంగా హోమాలు ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: అతి పురాతనమైన వినుకొండ కొండమెట్ల వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం కళ్యాణం కోసం ఉత్తరాయన మాసం మొట్టమొదటి శనివారం శనీశ్వర స్వామి జన్మ నక్షత్రం పురస్కరించుకొని రుద్ర సంపుటిత మనసు రేంద్ర హోమం మరియు సుదర్శన హోమాన్ని పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు నల్లూరి. దామోదరరావు, సేవా తత్పరులు ముఖ్యఅతిథిగా పాల్గొని హెూమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వామి సేవకులు జాజులు. మాల్యాద్రి, రాము, వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, పాలడుగు ఆదినారాయణ, మహిళా భక్త బృందం పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-వినుకొండ: శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు పట్టణంలోని శృంగారపు వనం నందు రైల్వే ట్రాక్ ప్రక్కన సుమారు 30 లక్షల విలువైన డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్మన్ షకీల దస్తగిరి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ జయరాజు, 16వ వార్డు కౌన్సిలర్ సానాల పుల్లయ్య, మున్సిపాలిటీ డిఇఇ వెంకయ్య, ఎఇఇ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రకళా ప్రదర్శనకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర-వినుకొండ: బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినుకొండ లయోలా ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి మెగా చిత్రకళా ప్రదర్శనకు అపూర్వ స్పందన లభించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు బివి. నాగేశ్వరరావు, తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి చిత్రకళా ప్రదర్శన విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ షకీలా దస్తగిరి మాట్లాడుతూ చిత్రకళ అజరామమైనదని శాశ్వత కీర్తిని సంపాదించి పెడుతుందని ఆమె అన్నారు. ఈ చిత్రకళ ప్రజల మనసును హత్తుకునే విధంగా ప్రకృతికి సంబంధమైన స్త్రీ పురుషుల బంధాలు, పర్యావరణం, తల్లి ప్రేమ ఇలా కళాకారుని మదిలో వెలువడిన పలు అంశాలు చిత్ర రూపంగా ప్రదర్శనమిచ్చాయని జాతీయ చిత్రకారుడు వజ్రగిరి జస్టిన్, తెలిపారు. చిత్రకళ రంగంలో అంతర్జాతీయ రికార్డులు అవార్డులు సాధించిన సి. కోటేష్ (నంద్యాల) కళాఖండాలు విద్యార్థులను విశేషంగా ఆకర్షించాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన స్థానిక చిత్రకారులు వజ్రగిరి జస్టిస్ చిత్రాలు ప్రముఖంగా ఆకర్షించడమే కాకుండా లైవ్ ఆర్ట్ డెమో విద్యార్థుల మనుషులను దోచుకున్నట్లు అతిథులు అభిప్రాయం వ్యక్తపరిచారు. ప్రపంచంలో ఎన్నో దేశాల నుండి సేకరించిన కరెన్సీ మరియు నానాల ప్రదర్శన అత్యద్భుతంగా ఉన్నట్లు రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపారు. జాతీయ చిత్రకారుడు సి. కోటేష్, మాట్లాడుతూ ప్రకృతి నుండి మానవుడు నేర్చుకోవాల్సింది చాలా ఉందని ప్రకృతి లేకపోతే మానవ మనుగడ లేదని ప్రతి చిత్రం ఒక ప్రత్యేకతను కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుపీరియర్ ఫాదర్ జ్ఞానదేవ్, షేక్. దస్తగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి షేక్. షకీల, 30 అవార్డు కౌన్సిలర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు, వినుకొండ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, శావల్యాపురం ఎంపీపీ ముండ్లమూరి అనిల్ కుమార్, 19వ వార్డు కౌన్సిలర్ ఎంఎస్ కే భాష 20వ వార్డు కౌన్సిలర్ నంది నరసింహారావు, ఆరో వార్డు కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన 70 మంది జాతీయ అంతర్జాతీయ చిత్రకారులు 200 కళాఖండాలు ప్రదర్శించారు.

ప్రత్యేక పూజల్లో జీవీ

విశాలాంధ్రద-వినుకొండ: పట్టణంలోని మెయిన్ బజార్లో పాత శివాలయములో పుష్య మాసం, ఉత్తరాణం, శనివారం అమావాస్య పర్వదినం సందర్భంగా స్వామి వారి ప్రత్యేక పూజల్లో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు పూజలు నిర్వహించారు. వీరితోపాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గుంటూరు : గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెదకాకాని మండలంలో కాకర్ల వెంకటరామిరెడ్డి నాయకత్వంలో అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్, రీజినల్ కో ఆర్డినేటర్ తోట మహేష్, గుంటూరు జిల్లా అధ్యక్షులు తాడిబోయిన రాజేష్, జనరల్ సెక్రటరీ అనిల్ రాథోడ్, ధనలక్ష్మి, కమల్ హసన్, తోట, జాన్ బెన్హర్, చల్లా శ్రీనివాస్, సుగుణ కుమారి, హరికృష్ణ, ఉదయ్, నజీర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకాని మండల అధ్యక్షులుగా ఆరాధ్యుల శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శిగా తాడికొండ బాలచంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జొన్నలగడ్డ రాణి, వి.నాగరాజు తదితరులను ఎన్నుకున్నారు.

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రవ్యాప్తంగా 108లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు డిమాండ్ చేశారు. శనివారం ఉద్యోగుల నిరసనకు ఆయన, టీడీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. ముఖ్యమంత్రి వేతనాల పెంపు తక్షణమే అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగాలలో 108 సిబ్బందికి వెయిటేజి మార్కులు అందించాలన్నారు. ఈఎమ్‌ఐకి రూ.30వేలు, పైలేటికి రూ.28వేలు వేతనం చెల్లించి వారిని కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అక్రమంగా తొలిగించిన వారిని విధులలోకి తీసుకోవాలన్నారు. 8గంటల పని విధానం 108 ఉద్యోగులకు అమలు చేయాలని, 1వ తేదిన ప్రభుత్వ చెల్లింపుతో నిమిత్తం లేకుండా ప్రతి నెల చెల్లించాలని చదలవాడ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి ఉద్యమానికి తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నన్ షరీఫ్, మాబు, బడే బాబు, ఉమ్మర్, మహమ్మద్ రఫీ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఖాళీ స్థలాలకు టెండర్లు

విశాలాంధ్ర-మాచర్ల : మాచర్ల ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న గురజాల బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలమునకు టెండర్ సమయం ఫిబ్రవరి 2వ తేదీతో ముగియనుందని డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య తెలిపారు. శనివారం డిపో మేనేజర్ పిచ్చయ్య విలేకరులతో మాట్లాడుతూ గురజాల బస్‌స్టేషన్‌కు తూర్పు భాగంలో ఉన్న 4677 చదరపు గజాల ఖాళీ స్థలం టెండర్‌కు సిద్ధంగా ఉందన్నారు. టెండర్ ద్వారా స్థలాన్ని దక్కించుకున్న వారికి 15 సంవత్సరముల కాలపరిమితి ఉంటుందని, ఈ స్థలంలో ఏ వ్యాపారమైన నిర్వహించుకోవచ్చు అని అన్నారు. టెండర్ వేసుకునేందుకు ప్రభుత్వం [illegible] వెబ్‌సైట్ అందుబాటులో ఉందన్నారు. టెండర్ దారులు మరిన్ని వివరాల కోసం నెల్లూరు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆర్.ఎం కార్యాలయంలో ఈ నెల 25న జరగనున్న సమావేశానికి హాజరుకావచ్చు అన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన దక్కించుకున్న వారి పేర్లను తెలియజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్సవ కమిటీ చైర్మన్‌గా రాంబాబు

విశాలాంధ్ర-రెంటచింతల : స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పల్లెర్ల రాంబాబును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 14 నుంచి నిర్వహించనున్న వార్షికోత్సవ ఏర్పాట్లపై కమిటీ సమావేశంలో చర్చిం చారు. కార్యక్రమంలో దేవదాయశాఖ ఈఓ రామిరెడ్డి, పూజల రామయ్య కట్ట మూరి నాగేశ్వరావు, పూజారి కృష్ణమాచార్యులు, పలువురు పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరి

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం బాపట్ల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వాహనాలు ఇన్సూరెన్స్ విధానమును గురించి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగారావు అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించి ఇన్సూరెన్స్ విభాగం గురించి డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. అలాగే జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాహనాల ప్రయాణించే ముందు వాహనం పరిస్థితిని, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను, అలాగే బండికి సంబంధించిన వివరాలు కూడా డ్రైవర్లు తెలుసుకొని ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతిఒక్కరు కూడా బాధ్యతగా ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సినదిగా వాహనదారులను కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సర్వేయర్ వేణుగోపాల్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ, అంకారావు, బాపట్ల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, సెక్రటరీ కరీం, ఎన్జీవో శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా తండా ప్రధాన రహదారి



విశాలాంధ్ర-విజయపురిసౌత్: చింతలతండా నుంచి మాచర్ల వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాగర్ నుంచి చింతల తండా, చెంచుకాలనీ, బెల్లంకొండ వారి పాలెం, కొప్పునూరు, అలుగురాజుపల్లి, కొత్తపల్లి గ్రామాల మీదుగా మాచర్ల వెళ్లే ఈ రహదారిలో గుంతలు అడుగు నుంచి రెండు అడుగుల లోతులో ఉన్నాయి. సాగర్ నుంచి మాచర్ల వెళ్లే ప్రయాణికులు ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్‌లలో ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు. రోడ్డు అధ్వాన్నంగా మారడంతో పలు చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఏళ్ళు గడుస్తున్నా రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి అస్తవ్యస్తంగా ఉండటంతో వాహనదారులు గమ్యం చేరేందుకు గంటలకొద్ది సమయం పడుతుండడంతో పాటు, వాహనాలు కూడా మరమ్మతులకు గురవుతున్నాయి. గుంతలమయంగా మారిన ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి రహదారికి మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా సిద్దయ్య

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ సీనియర్ న్యాయవాది సిద్దయ్యకు నూర్ బాషా సంఘం నుంచి పల్నాడు జిల్లా బీసీ సాధికార సమితి కన్వీనర్‌గా నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వినుకొండ టీడీపీ కార్యాలయంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సిద్దయ్యను ఘనంగా సన్మానించారు. టీడీపీ బీసీల పార్టీ అని, పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేసే ప్రతి వ్యక్తికి ప్రత్యేక స్థానం కల్పిస్తారన్నారు. పార్టీ అభ్యున్నతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. సిద్దయ్య మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు తనపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ బీసీ సాధికార సమితి జిల్లా కన్వీనర్‌గా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని అన్నారు. జిల్లాలోని బీసీల సమస్యల పరిష్కారానికి అండగా నిలిచి, బీసీల ఐక్యతతో పోరాడతామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పోట్లూరి సైదారావు, జిల్లా తెలుగుదేశంపార్టీ వినుకొండ లీగల్ సెల్ అధ్యక్షులు మీసాల శ్రీనివాసరావు,టిడిపి నాయకులు వంకాయలపాటి పేరయ్య,లగడపాటి శ్రీనివాసరావు, పెమ్మసాని నాగేశ్వరరావు,రొడ్డా వీరాంజనేయ రెడ్డి,పల్లమీసాల దాశయ్య,జరపల్ గోవిందు నాయక్,మీసాల మురళీ కృష్ణ యాదవ్,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

Siddhartha Institute of Pharmaceutical Sciences
Jonnalagadda, Narasaraopet, 522601,Palnadu Dist, A.P
Ph. 08647-218234, 8019882820,9160313185
Email: siddharthanrt@gmail.com
SPOT & CAT-B ADMISSIONS FOR-2022
A Few Seats are vacant in the convenor quota admissions for the courses of 1st Year B.Pharmacy & Pharm.D as a few Students allotted by the convenor APEAPCET have not repoted even after the cut off date. These vacant seats will be filled as per the norms given by the chairman, APSCHE.
Eligible students who are interested to take spot (or) cat-B admission in the above courses may attend to spot (or)cat-B admission counselling at the college on Monday 23.01.2023 at 11:00 Am, along with necessary documents
SECRETARY & CORRESPONDENT

వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి
ఘనంగా కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్రంలో వ్యవసాయ రంగాలకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్లాటినం జుబ్లీ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఏ.విష్ణువర్ధన్ రెడ్డి వేడుకలను ప్రారంభించి కళాశాల విశిష్టతను వివరించారు. సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఎన్నో వ్యవసాయ సంస్కరణలు చేపట్టారన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల వద్దకే వ్యవసయాధికారులు వచ్చి సలహాలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేశారన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా మెట్ట భూములకు నిరంతరం నీటిని అందిస్తూ రైతులకు ఎంతో సహాయకారిగా ఉంటుందని తద్వారా అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపుతుందని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల 75 ఏళ్ళ ఆవిర్భావ చరిత్రలి ను పురస్కరించుకుని ఏర్పాటుచేయబడిన లిప్లాటినం జూబ్లీలి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలను గ్రామీణ స్థాయిలో ప్రారంభించిన మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని, వాటి ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీ ధరకే అందించడమే కాక రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకే ప్రభుత్వమే తిరిగి కొనుగోలు చేయడం ద్వారా వారిని ఆదుకుంటుందన్నారు. రైతుల సమగ్ర సమాచారాన్ని ఇ-క్రాప్ బుకింగ్ ప్రక్రియ ద్వారా రిజిస్టర్ చేసి ప్రతి రైతుకు సౌకర్యాలు అందేలా చేస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలను స్థాపించడం వలన వ్యవసాయ విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, అనేక మంది వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు, వ్యవసాయ డిప్లొమా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రైతు బీమా పథకం ద్వారా నూటికి నూరు శాతం ఇన్సూరెన్స్ అందిస్తున్న తొలి రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. భూసార పరీక్షలను ఉచితంగా నిర్వహించి, రైతులు సాయిల్ హెల్త్ కార్డులను ఇస్తూ సస్య రక్షణ సూచనలు సూచనలు చేస్తున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా పంట నష్ట నివారణ చర్యలు తీసుకుని వారికి లబ్ది చేకూరుస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు అజేయ కళ్ళంలి మాట్లాడుతూ వ్యవసాయం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా 4-5 బిలియన్ డాలర్ల నికర ఆదాయం వస్తుందని, ఆర్థిక, వాతావరణ, సాంకేతిక మార్పులను పరిశీలిస్తూ పరిశోధనను పెంపొందించుకుని భవిష్యత్తు తరాలకు బాపట్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు ఆదర్శంగా నిలవాలన్నారు. బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతిలి మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాలను వ్యవసాయ విశ్వ విద్యాలయంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అంప్ర. శాసన మండలి చీఫ్ విప్ డా. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యవసాయ కళాశాల చరిత్రను చక్కగా విశ్లేషించి కళాశాల అభివృద్ధికి పాటుపడతానన్నారు. రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్.నరసింహారావు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం పట్ల ప్రతి ఒక్కరూ దృష్టిపెట్టాలన్నారు. యువ వ్యవసాయ వాణిజ్యవేత్తలు కోసం వ్యవసాయ విద్యలో డిజిటల్ కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగ పురోభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉప కులపతి డా.ఏ.విష్ణువర్ధన్ రెడ్డిలి మాట్లాడుతూ చైనా, బ్రెజిల్, అమెరికా వంటి దేశాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో 8.92 శాతం వృద్ధి రేటు అధికంగా ఉందన్నారు. ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి 30 శాతం అధిక నిధులు మంజూరు చేసిందన్నారు. 54 శాతం వేరుశనగ వంగడాలను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆచార్య ఎం.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం రూపొందించిన వెరైటీలనే సాగుచేస్తున్నట్లు తెలిపారు. విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా.జి.రామరావు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వ విద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాల పురోభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు కళాశాల పురోగతిని విశ్లేషిస్తూ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. విద్యార్థుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.సభ అనంతరం వ్యవసాయ కళాశాల 75 ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా రూపొందించిన సావనీరును ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు అజయ్ కల్లం, బాపట్ల శాసన సభ్యుడు కోన రఘుపతి ,ఎమ్మెల్సీ పోతుల సునీత, కల్యాణి,శాసన మండలి చీఫ్ విప్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు,రాజ్యసభ సభ్యుడు జి.వి యల్ నరసింహారావు, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదాన సలహా దారుడు అజయ్ కల్లామ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు ఉన్నతాధికారులు డా.ఎం.మాలకొండయ్య, డి. కనకరత్నం, బి.శ్రీనివాసులు, జె.ప్రభాకర రావు, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, విజయనగరం ఎం.ఎల్.సి.జి. కళ్యాణి, చీరాల ఎం.ఎల్.సి. పోతుల సునీత, కె.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి వస్తువుల బహుకరణ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల పరిధిలోని చందోలు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి చందోలు ఆదర్శ గ్రామాభిదయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఈస్టన్ మసాలా డీలర్ మక్బూల్ బాషా బహూకరించిన రెండు అద్దాల అరలు స్టోర్ రూమ్‌కు అమర్చారు. ఉండవల్లి అశోక్ తండ్రి ఉండవల్లి నారాయణ రావు పేరు మీద 15 కుర్చీలను ఆరోగ్య కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా చందోలు ఆదర్శ గ్రామాభిదయ కమిటీ వారు మాట్లాడుతూ దాతలు ఆరోగ్యం కేంద్రానికి తమ వంతుగా పలు వస్తువులను అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక విద్యాధికారి డాక్టర్ నీలాకాంత్ కార్మెల్, ఆదర్శ గ్రామా అభ్యుదయ కమిటీ కోశాధికారి మస్తాన్ బేగ్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది టి.సాంబయ్య, కే.నాగేశ్వరావు, యు.నరసింహారావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతి లక్ష్మయ్య ఆశయాలు కొనసాగిద్దాం

విశాలాంధ్ర- చీరాల : నూతి లక్ష్మయ్య ఆశయాలు కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని ఉమ్మడి ప్రకాశం జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య అన్నారు. చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో కామ్రేడ్ నూతి లక్ష్మయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్,చీరాల నియోజకవర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ మాట్లాడుతూ సీపీఐ నాయకులు నూతి లక్ష్మయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని, ఆయన జీవితంలో ఎందరో బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు పోరాటాలు చేసారని అన్నారు. ఎక్కడ బాధితులు ఉంటే అక్కడ నూతి లక్ష్మయ్య ఉండేవారని సమస్య ఏదైనా పరిష్కరించేదాక ఆయన బాధితులకు అండగా ఉండేవారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపిస్తే ఖచ్చితమైన సమయానికి కార్యక్రమానికి వచ్చి పూర్తి చేసేవారని నేటి యువకులు ఆయన జీవితాన్ని చూసి చాలా నేర్చు కోవాలని అన్నారు. నేటి రాజకీయాలలో వ్యక్తిగత స్వార్థం పెరిగిపోయిందని ఏదైనా పదవిరాగానే దోచుకోవడం పరిపాటి అయ్యిందని ఆదర్శ రాజకీయాలు కరువయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,బాపట్ల జిల్లా వ్యవసాయ సంఘ కన్వీనర్ జెల్లీ భాగ్య శ్రీధర్,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, ప్రజావేదిక నాయకులు గుమ్మడి ఏసురత్నం, రామేశ్వరం కుమార్, సీపీఐ నాయకులు శ్రీమన్నారాయణ సీనియర్ సిటీజన్స్ నాయకులు హరిహరరావు, కోలా వీరంజనేయులు పాల్గొన్నారు.

కబడ్డీలో పల్లెకోన విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : బాలికల కబడ్డీ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండలంలోని పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న నరసరావుపేటలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లాల స్థాయి బాలికల కబడ్డీ ఎంపికలలో తమ పాఠశాల విద్యార్థిని మొర్ల సౌమ్య, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెల 24న విశాఖపట్నం అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో తమ విద్యార్థిని ఆడుతుందని తెలిపారు. అదే విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లా మాదల ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ - 17బాలికల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో తమ విద్యార్థిని పి. సమీర అత్యుత్తమ ఆటతీరును కనబరచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. విజయనగరం జిల్లాలో ఈ నెల 23 నుంచి జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థిని ఆడుతుందన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం. విద్యాసాగర్ క్రీడా దుస్తులను అందజేశారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీ, విద్యార్థినులను, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

జీజీహెచ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పది సంవత్సరాల షబీనా తస్లీమ్ గత వారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లోని ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి ఓపీడీకి వెళ్లింది. ఆమె చిన్నతనం నుంచి తన ముఖం ఒక వైపు కాలక్రమేణా చిన్నదైపోతుందనే సమస్యతో గుంటూరు జీజీహెచ్‌కు వచ్చింది. దీంతో జీజీహెచ్‌లోని ప్లాస్టిక్ సర్జన్లు ఆమెను పరీక్షించారు. ఆమెకు 'ప్రోగ్రెసివ్ హెమిఫేషియల్ అట్రోఫీ'అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ వ్యాధి ఉన్న రోగులు వారి ముఖం ఒక వైపు వయస్సుకు అనుగుణంగా పెరగక పోవటం లేదా కాలక్రమేణా చిన్నదిగా మారుతుందని వైద్యులు వెల్లడించారు. ప్లాస్టిక్ సర్జరీ బృందం ఆమె ముఖంపై ఆటోలోగస్ కొవ్వు బదిలీని నిర్వహించింది. ఇది కాస్మెటిక్ సర్జికల్ ప్రక్రియ. దీనిలో ఉదరం, తొడల వంటి ప్రదేశాల నుంచి సేకరించిన కొవ్వును ప్రాసెస్ చేసి శరీరంలోని ఇతర భాగాలలోకి తిరిగి ఇంజెక్ట్ చేస్తారు. సర్జరీని విజయ వంతం చేసిన ప్లాస్టిక్ సర్జరీ విభాగం మొత్తాన్ని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి అభినందించారు. ప్లాస్టిక్ సర్జన్లు డాక్టర్ నిశాంత్ సాధనాల, డాక్టర్ నజ్మా బృందంలో భాగమయ్యారు.

సీఎం జగన్‌ను ఆదరించాలి..

విశాలాంధ్ర - నిజాంపట్నం : సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలు ఆదరించాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జున కోరారు. శనివారం మండలంలోని పల్లపట్ల గ్రామంలో మూడవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎంపీ మోపిదేవితో పాటు ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లినప్పుడు అవ్వాతాతల మోములో చిరునవ్వు కనిపిస్తుందన్నారు. ప్రజలందరూ వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను దగ్గరగా చూసిన జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి ఇంటికి ఒక అన్న, తమ్ముడిలా, ఇంటి పెద్ద కొడుకులా, విద్యార్థుల పట్ల మామయ్యలా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్ ధ్యేయమన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు.కులం, మతం పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తు ఎక్కడ అవినీతికి ఎక్కడ తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ పారదర్శకంగా నవరత్నాలను సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి హరనాథ్ బాబు, జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, సర్పంచ్ గంగుల రత్న ప్రసాద్, ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి, తహశీల్దార్ ఎం.శిరీష, ఎంపీటీసీ నాజర్ ఖాన్, మండలంలోని అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ కళాశాల ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లేవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ప్రలిమినరీ రాత పరీక్షకు భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శనివారం ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలలో 8567 మంది అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, అభ్యర్థులను అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసామని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. 10 గంటల నుంచి 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్‌లు, బ్లూ టూత్ పరికరాలు, వాచ్‌లు పరీక్షా హాలులోకి అనుమతించబడవని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లతో పాటు ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకురావాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు సంబంధించి అవకతవకలకు పాల్పడినా క్రిమినల్ కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఎటువంటి ఉద్యోగాలకు అనర్హులవుతారని తెలిపారు. కాపీయింగ్ మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడి పట్టు బడితే పోలీస్ నియామకాలలో ప్రవేశం కోల్పోవడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తారని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉంటుందని గుంపులుగా ఉండకూడదన్నారు. పరీక్షా కేంద్రాలకు దగ్గరలో గల జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్‌లు అన్ని మూసి వేయాలన్నారు. పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష, రిక్రూట్మెంట్ అంత పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఫిజికల్ వ్రాత పరీక్షలలో ఉత్తీర్ణత అయితేనే ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులు గుర్తుంచుకోవాలన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, ప్రైవేట్ వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ఎస్పీ తెలిపారు.

సలహాదారుల సంఖ్య తెలియకపోవడం సిగ్గుచేటు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎంత మంది సలహాదారులను నియమించారో అధికారులకే తెలియదా? అంటూ ఈరోజు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నిస్తే జవాబు చెప్పలేని స్థితిలో అధికారులున్నారంటే ప్రభుత్వ పరిపాలన ఎలా వుందో ప్రజలు గ్రహించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుచూ ముఖ్యమంత్రి తన ఇష్టారీతిలో తన మనుషులకు అర్హత వున్నా లేకున్నా కేబినెట్ హోదాలో సలహాదారులను నియమించి, లక్షలాది రూపాయల ప్రజా డబ్బును జీతాల రూపంలో చెల్లించటాన్ని హైకోర్టు తప్పు పట్టిందని ఆయన విమర్శించారు. సలహాదారుల నియామకాన్ని రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎటువంటి పనులు, సలహాలు ఇవ్వకపోయినా సాలీనా సుమారు 400 కోట్లు రూపాయలు జీతాలు, బత్యాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారని సాయిబాబా తప్పు పట్టారు. నెల నెలా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం సలహాదారులకు మాత్రం కొట్లాది రూపాయల ప్రజా ధనం దోచిపెడుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో శాఖలవారీగా సలహాదారుల సమాచారం సేకరించి సర్వోన్నత న్యాయస్థానంకు సమర్పించే పనిలో అధికారులు పడ్డారంటే, రాజకీయ నిరుద్యోగులకు ముఖ్యమంత్రి కల్పించిన పునరావాస కేంద్రాలుగా సలహాదారుల వ్యవస్థ మారిపోయిందని సాయిబాబా విమర్శించారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ నియామకాలు చేశారన్న అబద్దపు ప్రచారం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముఖ్యమైన శాఖలలో వందలాది మంది తన సామాజిక వర్గానికి ఎలా కట్టబెట్టారని ఆయన ప్రశ్నించారు. నాయకులు ఆదిన బసవపున్నయ్య, లంకా మురళి, కట్టా శరత్, ఆరేపల్లి సుబ్బారావు, పప్పల కిరణ్‌కుమార్, ఎ. శ్రీనివాసరావు, ఈగా నాగభూషణం, షేక్ ఇంతియాజ్, మహమ్మద్ కౌసర్ అలీ పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కమ్యూనిస్టు విప్లవ యోధుడు విఐ లెనిన్ 99వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు జిల్లా సీపీఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆనాడు రష్యాలో జార్ చక్రవర్తుల రాచరిక పాలనకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు చేసి ప్రథమ సోషలిస్ట్ రాజ్యాన్ని స్థాపించిన మహానేత కామ్రేడ్ లెనిన్ అన్నారు. సోషలిస్టు సిద్ధాంతకర్త మాత్రమే మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో సోవియట్ యూనియన్ రూపంలో ప్రపంచానికి సాటి చెప్పిన విప్లవకారుడు కామ్రేడ్ లెనిన్ అన్నారు. నాటి నుంచి నేటి వరకు అనేక ప్రపంచ దేశాలలో సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పడుటకు సోవియట్ యూనియన్‌గా నిలిచిందని పేర్కొన్నారు. కారల్ మార్క్స్‌తో ఉండి విడదీయరాని స్నేహ బంధాన్ని ఏర్పరచుకొని రష్యాలోని రాచరికాన్ని ఎదిరించి విప్లవ పోరాటం కొనసాగించి కామ్రేడ్ లెనిన్ రష్యాకు స్వాతంత్రం సిద్ధింపజేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహాదీశాలి అని కొనియాడారు. 1920 రష్యా విప్లవాన్ని ఆదర్శంగా తీసుకొని దేశంలో బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి కార్మికులందరినీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ యోధులు వ్యూహరచన చేసి స్వాతంత్ర్యం సాధించేంత వరకు పోరాటం కొనసాగించారని తెలియజేశారు. వెనిగండ్ల గ్రామ సీపీఐ కార్యదర్శి బుల్లా బాబురావు, జి.సత్యనారాయణ, వీరయ్య, జి.రవి, కామేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : పశుపోషకులు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను వినియోగించుకుని పశువులకు వైద్యం చేయించాలని ఎంపిపి డి.లలితకుమారి, జడ్‌పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరిలు కోరారు. మండలంలోని రాచూరు గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు విధిగా టీకాలు వేయించి వ్యాధుల నుంచి పశువులను రక్షించుకోవాలని ప్రభుత్వం అందించే సబ్సిడీలు, రాయితీలను పొందాలన్నారు. పశువైద్యుల సలహాలు పాటించి ఆర్థిక పరిపుష్టి సాధించాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ శిబిరంలో 40 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. 10 దూడలు, 40 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఆళ్ళమూడి, గుత్తావారిపాలెం, భట్టిప్రోలు పశువైద్యులు రోషన్, రంజిత, సిబ్బంది గాయత్రి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అరసం పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర-తెనాలి : ఫిబ్రవరి 11, 12 తేదీలలో జరగనున్న అభ్యుదయ రచయితల సంఘం (అరసం) 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక తాలూకా జూనియర్ కళాశాలలో 8 నుంచి 10వ తరగతి బాలబాలికలకు నిర్వహించిన కథ చెప్పండి, వకృత్వం, వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగా, అరసం తెనాలి అధ్యక్షులు కనపర్తి బెనహహర్ పర్యవేక్షించిన ఈ కార్యక్రమానికి అయినాల మల్లేశ్వరరావు, షేక్ అస్మతున్నీసా, అలపర్తి వెంకటేశ్వరరావు, వి.లక్ష్మీ, ఎం.అన్నారావు, పి.రవికుమార్, బి.ప్రకాశరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం కార్యవర్గ సభ్యులు బొల్లిముంత కృష్ణ, షేక్ అబ్దుల్ హకీం జాని, పి.వెంకటేశ్వరరావు, టి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. 22వ తేదిన కళాశాల విద్యార్థులకు జరిగే పోటీలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కమ్యూనిస్టు విప్లవ యోధుడు వీఐ లెనిన్ 99వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అగ్రిగోల్డ్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టిన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు రష్యాలో జారు రాజుల రాచరిక అరాచక పాలనకు వ్యతిరేకంగా విప్లవ పోరాటం కొనసాగిస్తున్న కామ్రేడ్ మార్క్స్ పోరాటాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు భావజాలానికి పునికి పుచ్చుకొని ఆయనకు నీడలా వెన్నంటి ఉండి విడదీయరాని స్నేహ బంధాన్ని ఏర్పరచుకొని రష్యాలోని రాచరికన్ని ఎదిరించి విప్లవ పోరాటం కొనసాగించి కామ్రేడ్ లెనిన్ రష్యాకు స్వాతంత్రం సిద్ధింపజేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహా దీశాలి అని కొనియాడారు. వెనిగండ్ల గ్రామ సీపీఐ కార్యదర్శి బుల్లా బాబురావు, సత్యనారాయణ, వీరయ్య, కామేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటాం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : కష్టాలలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా తోడుగా నిలుస్తామని ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. బాపట్ల మండలం వేధులపల్లి పంచాయతీకి చెందిన మాజీ హోంగార్డ్ వాసు అనారోగ్య కారణంగా కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి జీవనాధారం లేకుండా నివాసంలోనే జీవిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న హోంగార్డు వాసుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశామని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం కారణముతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షుడు జంగం దాసు, సంయుక్త కార్యదర్శి జోగి సువర్ణ రాజు, కార్యవర్గ సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు ఉన్నారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని శాసనసభ్యులు కోన రఘుపతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బేతపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి చేసిన అభివృద్ధిని గురించి, ప్రభుత్వ నుంచి పొందిన లబ్దిని గురించిన వివరాల బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాల వృద్ధురాలు శాసనసభ్యులు కోన రఘుపతి తాతగారైన కోన వెంకట్రావును జ్ఞాపకం చేసుకుంటూ మరలా బాపట్లలో శాసన సభ్యులుగా కోన రఘుపతినే గెలవాలని గడపగడప కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కోన జై అంటూ నినాదాలు చేసింది. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల్లో బామ్మ చేసిన హడావుడికి పార్టీ శ్రేణులు నూతన ఉత్తేజం నింపింది. శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరుపేద పక్షపాతినే కాకుండా ప్రజా క్షేత్రంలో వారి మనసును గెలిచినటువంటి వ్యక్తిని కొనియాడారు. అదేవిధంగా బాపట్ల జిల్లాగా నూతన సకంలోకి బాపట్ల ప్రాంతాలు రావడం శుభసూచకమని కోనా అభిప్రాయపడ్డారు. 2023 సంవత్సరంలో ప్రజా సమస్యలన్నిటిని కూడా పరిష్కరించి రైతులకు గిట్టుబాటు ధరను కలిగించి మధ్య దళారుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి రైతులను నాదుకోటమే ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారని తెలియజేశారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో శాసనసభ్యులను అభిమానులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోకి వీరరాఘవరెడ్డి, మండల కన్వీనర్ వడ్డీముక్కల డేవిడ్, మచ్చ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, పుట్ట సుబ్బారావు, పాముల సాయిబాబు, దేవరపల్లి రవికుమార్, నక్క వీరారెడ్డి, వెదులపల్లి సర్పంచి, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ పదవీకాలం పొడిగింపు

విశాలాంధ్ర-వేటపాలెం : రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ చైర్మన్‌గా బీరక సురేంద్ర పదవీకాలం మరో రెండేళ్ళు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ జి. జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. సురేంద్ర శనివారం మీడియతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాపై నమ్మకముంచి తిరిగి దేవాంగ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో బిసి సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో మరోసారి పని చేసే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని రాష్ట్రంలోని దేవాంగ ప్రజల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాననీ బీరక సురేంద్ర తెలిపారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, రాష్ట్ర దేవాంగ సంక్షేమం సంఘం, వివిద జిల్లాల దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు, దేవాంగ పెద్దలు, మిత్రులు సురేంద్రను అభినందించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-జెపంగు లూరు : పంగులూరులో మృతి చెందిన గోరంట్ల శ్రీనివాసరావు (40) మృతదేహానికి శనివారం ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోని యస్‌సి కాలనిలో ఇటీవల మృతి చెందిన అన్నంగి కోటినాగులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కళాశాల అతిథి భవనానికి రూ.2 లక్షలు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల : అగ్రికల్చరల్ కాలేజ్ అతిథి భవనం నిర్మాణానికి తమ వంతుగా సాయం చేస్తున్నట్లు ఆలిండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ చైర్మన్ ఎమ్.ఎమ్ భాస్కరరావు,ప్రెసిడెంట్ సయ్యద్ అల్లా బక్షి,ఎమ్ సూర్య నారాయణ రాజు తెలిపారు. కళాశాల ప్లాటినం జూబ్లీ సందర్భంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్‌రెడ్డి,అసోసియేట్ డీన్ శ్రీనివాసరావుకు యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ రూ.2 లక్షల చెక్కును అందజేశారు.

23న ఫెన్సింగ్, సైక్లింగ్ పోటీలు

విశాలాంధ్ర - కర్లపాలెం : ఈ నెల 23వ తేదీన చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14, అండర్17 బాలురు, బాలికలకు ఫెన్సింగ్, సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి ప్రతాప్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, జనన ధృవీకరణపత్రం జిరాక్స్‌లతో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు సెలక్షన్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు ఎమ్ గోపి 9849275810ను సంప్రదించాలని తెలిపారు.

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం అద్భుతం

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్రంలో అన్ని చోట్ల కన్నా తెనాలిలో జగనన్న కాలనీలలో పేదల ఇళ్ళ నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ కృష్ణా-గుంటూరు జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి అన్నారు. తెనాలిలో శనివారం తెనాలి నియోజకవర్గ పార్టీ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌తో కలిసి ఇళ్ళను పరిశీలించారు. ఇళ్ళ యజమానులతో మాట్లాడారు. పెదరావూరు, జగనన్న కాలనీలలో లే అవుట్‌లు పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడారు. వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. శాసనసభ్యులు శివకుమార్ మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.